జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట







21 శుక్రవారం, ఆగస్టు 2026 పేజీలు:09




09లో


## సీజ్ చేసిన ఇసుకను మట్టితో కప్పివేత..

సంబంధిత వ్యక్తులపై కేసు



## బాలికలు ఆత్మవిశ్వాసంతో
# విద్యలో రాణించాలి

- నాగనూల్ కేజీబీవీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- 100 శాతం విద్యార్థినుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలి
- విద్యార్థినులతో ముచ్చటించి విద్య, వసతులపై ఆరా
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనూల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్‌కుమార్‌తో కలిసి పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థినుల హాజరు, విద్యాబోధన, పరిశుభ్రత, తాగునీటి వసతి, స్టోర్‌రూమ్, వంటగది, భోజన నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాల హాజరు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్‌డ. 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు మొత్తం 317 మంది విద్యార్థినులు నమోదై ఉండగా, గురువారం 229 మంది మాత్రమే హాజరైనట్లు గుర్తించారు.


మిగతా 2 లో


**చిన్నంబావి, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దమారూర్ గ్రామ సమీపంలో ఉన్న చిన్నమారు ఫేస్ 2 పంప్ హౌస్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పునరుద్ధరణపై మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక దృష్టి సారించారు. ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి కాపర్ వైర్లు చోరీకి గురికావడంతో దాదాపు నెల రోజులుగా మోటార్లు నిలిచిపోయి రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం పత్రికల్లో రావడంతో మంత్రి స్పందించారు. అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టారు.నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థను పునరుద్ధరించారు.గురువారం చిన్నమారు పంప్ హౌస్‌ను మంత్రి స్వయంగా పరిశీలించి మోటార్ల పనితీరును పరిశీలించారు. అనంతరం మోటార్లకు స్విచ్ ఆన్ చేసి పొలాలకు సాగునీటిని విడుదల చేశారు. దీంతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందుబాటులోకి రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.


మిగతా 8 లో




# బాలికలు ఆత్మవిశ్వాసంతో విద్యలో రాణించాలి

మొదటిపేజీ తరువాయి

**నాగర్ కర్నూల్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**





నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనూల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్‌కుమార్‌తో కలిసి పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థినుల హాజరు, విద్యాబోధన, పరిశుభ్రత, తాగునీటి వసతి, స్టోర్‌రూమ్, వంటగది, భోజన నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు.పాఠశాల హాజరు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్‌డ. 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు మొత్తం 317 మంది విద్యార్థినులు నమోదై ఉండగా, గురువారం 229 మంది మాత్రమే హాజరైనట్లు గుర్తించారు. గైర్హాజరైన విద్యార్థినుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 100 శాతం హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఆదేశించారు. తరచూ గైర్హాజరవుతున్న విద్యార్థినులను గుర్తించి కారణాలు తెలుసుకోవాలని, అవసరమైతే తల్లిదండ్రులతో మాట్లాడి వారు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలని సూచించారు.ఆరోగ్య సమస్యల కారణంగా దీర్ఘకాలంగా గైర్హాజరవుతున్న విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థినులు నిరంతరం పాఠశాలకు హాజరైతేనే విద్యలో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ తరగతి గదులు, విద్యార్థినులు చదువుకునే ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం విద్యార్థినుల ఆరోగ్యంతో పాటు చదువుపై కూడా సానుకూల ప్రభావం చూపుతుందని తెలిపారు.స్టోర్‌రూమ్‌ను పరిశీలించి అక్కడ నిల్వ ఉన్న సరుకులు, నిత్యావసర వస్తువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వస్తువులను సక్రమంగా భద్రపరచడంతో పాటు స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, సంబంధిత రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.పాఠశాలలోని ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించిన సందర్భంగా లీకేజీని గుర్తించిన కలెక్టర్ తాగునీటి విషయంలో విద్యార్థినులకు ఇబ్బందులు కలగకుండా దానిని వెంటనే సరిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్‌కుమార్‌ను ఆదేశించారు. పాఠశాలలో అవసరమైన చిన్నచిన్న మరమ్మతు పనులను కూడా ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, మౌలిక వసతుల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.వంటగదిని పరిశీలించిన కలెక్టర్ వంటగది పరిశుభ్రత, వంటకు ఉపయోగిస్తున్న సరుకులు, వాటి నిల్వ విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, నిర్ణీత సమయానికి భోజనం పెడుతున్నారా అనే విషయాలను విద్యార్థినులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన, పరిశుభ్రమైన, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని, వంట సమయంలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. తనిఖీలో భాగంగా పదో తరగతి తరగతి గదికి వెళ్లిన కలెక్టర్ విద్యార్థినులతో ముచ్చటించారు. వారి చదువు, పాఠ్యాంశాలపై అవగాహన, ఉపాధ్యాయుల బోధన, పరీక్షలకు సిద్ధమవుతున్న తీరుపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు తమ చదువు, భవిష్యత్ లక్ష్యాలను కలెక్టర్‌తో పంచుకున్నారు.ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదవాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజూ తరగతిలో బోధించిన పాఠాలను పునశ్చరణ చేసుకోవాలని, అర్థం కాని అంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని తెలిపారు. పరీక్షలను భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని, ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించేందుకు కష్టపడాలని విద్యార్థినులను ప్రోత్సహించారు.ప్రతి విద్యార్థినిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థినుల సామర్థ్యానికి అనుగుణంగా అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.కేజీబీవీలో ఇంటర్మీడియట్ విద్యార్థినుల కోసం నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకురావాలని, నిర్మాణ పనుల వల్ల విద్యార్థినుల విద్యాభ్యాసానికి ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తరగతి గదుల కొరత లేకుండా చూడడంతో పాటు మిగిలిన పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నాగర్‌కర్నూల్ మండల విద్యాధికారి కురుమయ్య, ఇన్‌చార్జి జీసీడీఓ నిర్మల, కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వప్న, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా పాఠశాలకు ఫ్యాన్లు బహుకరణ-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో నారాయణపేట నియోజకవర్గం శాసనసభ్యురాలు పర్ణిక రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ జాజాపూర్ ఉన్నత పాఠశాలకు 8 ఫ్యాన్లను బహుకరించడం జరిగింది. ఇట్టి ఫ్యాన్లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతికి అందించి పాఠశాల ప్రగతికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి , మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివినోచో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని. ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మంచిగా చదివి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల మధుసూదన్ రెడ్డి మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు కాంత్ కుమార్ నారాయణపేట కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్, మైనార్టీ మోర్చా నాయకులు గౌస్ ఎమ్మెల్యే వ్యక్తిగత సలహాదారుడు మాధవరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ గ్రామ సర్పంచ్ సంగీత రాములు ఉప సర్పంచ్ లక్ష్మణ్ వార్డ్ మెంబర్లు లింగప్ప రవి బ్రహ్మానందరెడ్డి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు నీలి రాములు ఆలుగడ్డ రవి వెంకటప్ప తదితరులు అందరూ పాల్గొన్నారు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం హెచ్ భాను ప్రకాష్ నరసింహ నరసింహులు మధుసూదన్ రావు వెంకటేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు







# ఆగస్టు 23న అర్ధరాత్రి నుండి ఆటో మరియు రవణ బంద్ ను విజయవంతం చేయాలని ఆర్టీవో మున్ని మేడం గారికి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 20( ప్రజా జ్యోతి)**

ఆటో మరియు రవాణా బంద్ విజయవంతం చేయాలని నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆర్టీవో మున్ని గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి యు సి ఐ జిల్లా కార్యదర్శి బోయిన్పల్లి రాము, తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్( ుఖజ× ) జిల్లా కార్యదర్శి బి నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చినా హామీ ఆటో కార్మికులకు నెలకు ₹12,000 రూపాయలు అమలు చేయాలని, ఆటో మోటార్ వర్కర్స్ కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో కార్మికులకు ప్రమాదం అన్నానికి 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలి. ఆర్టీసీ సంస్థ ద్వారా ఆటోలను నడిపిస్తామని, బస్సు టికెట్ బుక్ చేసినప్పుడే ఆటో టికెట్ కూడా బుక్ చేసుకోవచ్చని ప్రకటించడం జరిగింది. ఇది ఆటో కార్మికుల పొట్టకొట్టే చర్య, ఇప్పటికే మహిళలకు ఫ్రీ బస్సు పెట్టినప్పటి నుండి మహిళా ప్రయాణికులు ఆటోలలో ప్రయాణించడం తగ్గింది. దీంతో తీవ్రమైన ఆర్థిక భారంతో ఆటో కార్మికులు తమ జీవితాలను గడుపుతున్నారు. ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ సంస్థతో ఎలక్ట్రికల్ వెహికల్ సంస్థ దగ్గర తీసుకునేటటువంటి ఒప్పందం రద్దు చేసుకోవాలి. ఇప్పటికే ఆటోలు నడిపిస్తున్నటువంటి ఆటోడ్రైవర్లకే ఆ అవకాశం కల్పించాలి. ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి కింద రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి చూయించాలి. ఏ సంస్థలకు కాంట్రాక్టు అప్పగించకుండా ఆటో డ్రైవర్లని భాగస్వాములు చేసి ఉపాధి కల్పించాలి. రోడ్డు మీద ఆటోలు నడుపుతున్న ప్రతి ఆటో కార్మికునికి రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రికల్ వెహికల్ ఆటో లను మంజూరు చేయాలి. మీరు చేపట్టే రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంలో ఆటో కార్మికుల్ని భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టి యు సి ఐ సహాయ కార్యదర్శి ఏజీ భుట్టో, తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లా, జిల్లా సహా కార్యదర్శి సలీ జిల్లా నాయకులు కార్మిక సంఘం జిల్లా నాయకులు చెన్నారాయుడు ఆటో కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.





# రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలి: డాక్టర్ బాల శ్రీనివాస్

## - శ్రీ సంజీవని ఆసుపత్రి వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

**మహబూబ్‌నగర్ ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

శ్రీ సంజీవని ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆసుపత్రి నిర్వాహకులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి రక్తదాతలు విశేషంగా స్పందించి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన ఎంతోమంది ప్రాణాలను రక్తదానం ద్వారా కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రి వార్షికోత్సవం సందర్భంగా ప్రజా ఆరోగ్యానికి ఉపయోగపడే కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే మరిన్ని ఆరోగ్య, సామాజిక సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. శ్రీ సంజీవని ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం ద్వారా సేవాభావం, సామాజిక బాధ్యతకు ప్రాధాన్యత ఇచ్చినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.



# పాలమూరు నుంచి జాతీయ స్థాయికి ఎదగాలి

## - యువతలో క్రమశిక్షణ, పట్టుదల, దేశభక్తి పెరగాలి : కల్నల్ వి. సురేష్ గౌడ్







**మహబూబ్‌నగర్ ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**
"పాలమూరు నుంచి జాతీయ స్థాయికి ఎదగడం ప్రతి యువత కల కావాలి. సరైన ఆలోచనా విధానం, క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర కృషితో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చు" అని పాలమూరుకు చెందిన ప్రముఖ సైనిక అధికారి కల్నల్ వి. సురేష్ గౌడ్ అన్నారు. జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల లో నిర్వహించిన " ఫ్రమ్ పాలమూరు టూ నేషనల్ లెవెల్" కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. తన జీవిత ప్రయాణంలో ఎదురైన సవాళ్లు, తీసుకున్న నిర్ణయాలు, సాధించిన విజయాలను విద్యార్థులతో పంచుకున్నారు. అవకాశాల కోసం ఎదురుచూడకుండా.. అవకాశాలను సృష్టించుకునే స్థాయికి యువత ఎదగాలని సూచించారు. ఉద్యోగం కోసం వెతికే వారిగా కాకుండా, ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో చోటుచేసుకుంటున్న మార్పులను విశ్లేషణాత్మకంగా పరిశీలిస్తూ సాంకేతిక పరిజ్ఞానం, స్టార్టప్‌లు, పారిశ్రామికవేత్తల ఆలోచనా విధానం, నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని సూచించారు. టి - వర్క్స్ వంటి సంస్థలు, స్టార్టప్ ఎకోసిస్టమ్, ఆధునిక సాంకేతిక అవకాశాలు యువతకు అనేక కొత్త మార్గాలను చూపుతున్నాయని తెలిపారు. ప్రతి విషయాన్ని విశ్లేషణాత్మకంగా చూసే అలవాటును పెంపొందించుకోవాలని, పుస్తక పఠనం, శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం విజయానికి కీలకమని పేర్కొన్నారు."దేశం కోసం మనం ఏమి చేయగలం?" అనే ఆలోచన ప్రతి విద్యార్థిలో ఉండాలని కల్నల్ సురేష్ గౌడ్ పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. కోవిడ్ వంటి సంక్షోభాలను భారత్ సమర్థంగా ఎదుర్కొన్న తీరును ప్రస్తావిస్తూ.. సరైన నాయకత్వం, దృఢ సంకల్పం ఉంటే ఎలాంటి సవాలునైనా అధిగమించవచ్చని అన్నారు.రక్షణ రంగంలో యువతకు ఉన్న వివిధ అవకాశాలను వివరించిన ఆయన.. పాలమూరు యువతలో మరింత ఉత్సాహం, పట్టుదల, దేశభక్తి పెంపొందాలని ఆకాంక్షించారు.

**పాలమూరు బిడ్డగా జాతీయ స్థాయిలో సేవలు గర్వకారణం:**
ఈ సందర్భంగా జేపీ ఎన్ సి ఇ చైర్మన్ కె.ఎస్. రవి కుమార్ మాట్లాడుతూ.. కళాశాలలో నిర్వహించిన కార్యక్రమం ఎంతో గొప్పదని, విశిష్టమైనదని అన్నారు. కల్నల్ సురేష్ గౌడ్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన తండ్రితో కలిసి గడిపిన ఆత్మీయ క్షణాలను గుర్తుచేసుకున్నారు. పాలమూరు బిడ్డగా ఎదిగి జాతీయ స్థాయిలో సేవలందిస్తున్న కల్నల్ సురేష్ గౌడ్‌ను అభినందించారు. ఆయన విజయాలు పాలమూరు ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ అధికారి నాజర్, కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. కృష్ణమూర్తి, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా. వి.ఈ. చంద్రశేఖర్, డా. కె. గురు రాఘవేంద్ర రెడ్డి (ఏ ఎన్ ఓ, ఎన్ సిసి), కరుణాకర్ గౌడ్, డా. రమేష్ రెడ్డి, బాలనర్సింలు, అశోక్ కులకర్ణి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల జీవో గడువు పొడిగింపు

### - ఇండియా ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ వి. రాజశేఖర్ హర్షం

### - మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు

**నాగర్ కర్నూల్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**
దివ్యాంగుల నిరుద్యోగుల జీవన్మరణ సమస్యగా మారిన స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ గడువును 31-03-2028 వరకు పొడిగిస్తూ, జీవో ఎంఎస్ నెంబర్ 19 జారీ చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ వి . రాజశేఖర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా రాజశేఖర్ మాట్లడుతూ వెంటనే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హెడ్ ఆఫీసుల్లో , జిల్లా కార్యాలయాల్లో ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి, రాబోయే 3 నెలల్లోగా భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పోస్టుల భర్తీలో ఇప్పటివరకు తీవ్ర అన్యాయానికి గురవుతున్న శారీరక దివ్యాంగులకు మొదటి రోస్టర్ పాయింట్ కేటాయించాలని, అన్ని జిల్లాల్లో త్వరలోనే నోటిఫికేషన్లు వెలువడి అర్హులైన దివ్యాంగులందరికీ ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# వెన్నచేడ్‌లో నెల రోజుల నీటి సమస్యకు పరిష్కారం

**ప్రజాజ్యోతి గండీడ్:**
వెన్నచేడ్ గ్రామంలోని పన్నుపల్లి గల్లీలో వన్నుపల్లి బాలయ్య ఇంటి నుంచి బోడ భీమయ్య ఇంటి వరకు గత నెల రోజులుగా నెలకొన్న నీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య వెంటనే స్పందించి తాండూరు నుంచి వాటర్ ట్యాంకర్‌ను తెప్పించి స్థానిక ప్రజలకు నీటి సౌకర్యం కల్పించారు.నెల రోజులుగా నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యను గుర్తించి, ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవడంపై గ్రామస్థులు సర్పంచ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.



# మక్తల్ పట్టణం రోడ్ షోలో తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కకు ఘన స్వాగతం

## మక్తల్ అభివృద్ధి పనులకు గాను 173.83 కోట్ల నిధులతో శంకుస్థాపనలు

**నర్వ ఆగస్టు 21 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి పనుల శంకుస్థాపనలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాకాల మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క రోడ్ షో కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు, ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలోని ప్రధాన రోడ్డు నారాయణపేట అడ్డరోడ్డు నుండి బస్టాండు కూడలి వద్దకు అక్కడ అంబేద్కర్ కు పూలమాలలు వేసి అక్కడి నుండి, సంఘం బండ రోడ్డు వెంబడి ద్వారక ఫంక్షన్ హాల్ వరకు బైకు ర్యాలీలతో , వెంబడి కాంగ్రెస్ కార్యకర్తలు డబ్బులతో ధర్వేస్తూ ఘన స్వాగతం పలికారు, అనంతరం ద్వారకా ఫంక్షన్ హాల్ ఆవరణలో ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రభుత్వం మంజూరైనటువంటి 173 కోట్ల 83 లక్షల నిధుల పనులకు ఆవరణలో మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ అభివృద్ధి పనుల శిలాఫలకలను తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజు మరియు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సీతక్క మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేశారు, ఈ కార్యక్రమాలలో నియోజకవర్గ, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,





# బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు రోల్ మోడల్స్‌తో ముఖాముఖి

**మల్దకల్ ఆగస్టు 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పి.యం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మల్దకల్‌లో బాలికల కోసం గురువారం "గర్ల్ చైల్డ్ ఇంటరాక్షన్ విత్ రోల్ మోడల్స్" కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను రోల్ మోడల్స్‌గా పరిచయం చేసి,వారి అనుభవాలు,విజయ ప్రస్థానాలను విద్యార్థినులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీలతా రెడ్డి,ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఉషారాణి రోల్ మోడల్స్‌గా పాల్గొని విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించారు.అనంతరం బాలికలను ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రికి ఫీల్డ్ విజిట్‌కు తీసుకెళ్లారు.కళాశాల సందర్శన సందర్భంగా విద్యార్థినులు ఉన్నత విద్య,కెరీర్ అవకాశాలు,లక్ష్యసాధనకు సంబంధించిన ప్రశ్నలను అడగగా,ప్రిన్సిపాల్ శ్రీలతా రెడ్డి వారికి సమాధానాలు అందించారు.ప్రభుత్వ ఆసుపత్రి సందర్శనలో వైద్య వృత్తి,ఆరోగ్యం,భవిష్యత్ లక్ష్యాలపై విద్యార్థినులు డాక్టర్ ఉషారాణిని ప్రశ్నించారు.ఆమె స్ఫూర్తిదాయకంగా సమాధానాలు ఇస్తూ,స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి.సురేష్,ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు యు.రాజేశ్వర్ రెడ్డి పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. డాక్టర్ ప్రణీత,శ్రీధర్,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.రోల్ మోడల్స్‌తో నేరుగా మాట్లాడి,వారి అనుభవాలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందింది.ఉన్నత విద్య,కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించడంతో పాటు భవిష్యత్తులో తాము కూడా సమాజానికి ఆదర్శంగా నిలవాలనే స్ఫూర్తిని ఈ కార్యక్రమం కలిగించింది.బాలికల సాధికారత,లక్ష్యసాధనకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడింది.






# చిన్నంబావి సమీపంలో కారు బీభత్సం..డ్రైవర్ కు గాయాలు

## - సీట్‌బెల్ట్‌తో బయటపడ్డ కారు డ్రైవర్

**చిన్నంబావి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రం సమీపంలోని లక్ష్మీపల్లి గని గుంతల వద్ద గురువారం కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. కర్నూలుకు చెందిన మధు (45) ఏపీ 04 ఎంఈ 7963 కారులో కొల్లాపూర్ నుంచి చిన్నంబావి, పెబ్బేరు మీదుగా కర్నూలుకు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం.అతివేగంతో కల్వర్టును ఢీకొన్న కారు గాల్లోకి ఎగిరి పల్టీ కొట్టి రోడ్డుపై నిలిచినట్లు ప్రయాణికులు తెలిపారు. ఈ ప్రమాదంలో మధుకు గాయాలయ్యాయి. సీట్‌బెల్ట్ ధరించి ఉండటంతో ఎయిర్‌బ్యాగులు తెరుచుకుని ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.సమాచారం అందుకున్న స్థానిక మండల ఎస్సై రామన్ గౌడ్ పోలీసు సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 108 అంబులెన్స్ ఈఎంటీ నరేందర్, పైలట్ రాఘవేంద్ర ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం పెబ్బేరు ఆసుపత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

## - గ్రామాల్లో నేరాల నివారణకు ఇదే తొలి అడుగు

## - సుల్తానాపూర్‌లో పోలీస్ కళాబృందం వినూత్న అవగాహన కార్యక్రమం

**గద్వాల (ప్రజాజ్యోతి),ఆగస్టు 20:**

జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అలంపూర్ మండలం సుల్తానాపూర్ గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం సామాజిక భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు నేరాల నివారణలో వారిని భాగస్వాములను చేయడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా డయల్-112 సేవలు,సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత,పోక్సో చట్టం,డ్రగ్స్ దుష్ప్రభావాలు,గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112కు సమాచారం అందిస్తే,సమస్య స్వభావాన్ని బట్టి పోలీస్,అంబులెన్స్,ఫైర్ సర్వీసులు తక్షణమే స్పందించి అవసరమైన సహాయం అందిస్తాయని వివరించారు.షీ టీమ్ సభ్యులు మాట్లాడుతూ,'సురక్షా కా తిరంగాసైబర్ స్వతంత్ర తెలంగాణ'కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.'ఆగు..ఆలోచించు..నిజం నిర్ధారించు..సైబర్ భద్రత పెంచు'అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలతో పాటు ఫేక్ యాప్‌లు,నకిలీ ఉద్యోగాలు,కేవైసీ అప్‌డేట్,ఓటీపీ,బ్యాంకు వివరాల పేరుతో జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పించారు.వ్యక్తిగత,బ్యాంకింగ్ వివరాలను అపరిచితులకు వెల్లడించవద్దని హెచ్చరించారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.అలంపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.మైనర్లు వాహనాలు నడపరాదని హెచ్చరించారు.ప్రమాదాలు జరిగినప్పుడు ప్రథమ చికిత్స అందించే విధానాన్ని వివరించడంతో పాటు గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు అవసరాన్ని తెలియజేశారు.పోలీస్ కళాబృందం సభ్యులు పోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని,డ్రగ్స్ విక్రయాలు లేదా సరఫరాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు




చేయడం ద్వారా నేరాల నియంత్రణ,నేరస్తుల గుర్తింపు మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని పోలీసులు తెలిపారు.గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని,సామాజిక భద్రతలో పోలీసులతో కలిసి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు రాధమ్మ,రామాంజనేయులు,షీ టీమ్ కానిస్టేబుల్ యశ్వంత్,పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

# జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ సురేంద్రమోహన్

## - పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి





**గద్వాల ఆగస్టు 20(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

:కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతం చేసి, పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు అధికారులు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ,సహకార శాఖల కార్యదర్శి, జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ సురేంద్రమోహన్ కోరారు.గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై జిల్లా ఎన్నికల అధికారులు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌తో కలిసి ఆయన మాట్లాడారు.అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును నిర్ధారించుకునేందుకు ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.ఇప్పటికే విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా ప్రతులను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినందున,బూత్ లెవెల్ ఏజెంట్ల సహకారంతో క్షేత్రస్థాయిలో సంబంధిత ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరారు.జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఇది తన మొదటి పర్యటన అని,తదుపరి పర్యటనలో పోలింగ్ స్టేషన్లను సందర్శించడంతో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని సురేంద్రమోహన్ తెలిపారు.అప్పటిలోగా జిల్లా ఎన్నికల అధికారులు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,జిల్లాలో సుమారు 1.25 లక్షల మంది ఓటర్లు అనామలీస్ జాబితాలో ఉన్నారని తెలిపారు.మ్యాపింగ్ జరగని ఓటర్లు సుమారు 22 వేల మంది ఉన్నారని, వీరందరికీ నోటీసులు జారీ చేయనున్నట్లు చెప్పారు.మండలాలతో పాటు మున్సిపాలిటీల్లో ఏఈఆర్వోల ఆధ్వర్యంలో నిర్దేశిత తేదీల్లో సంబంధిత ఓటర్లకు నోటీసులు అందించేందుకు టామ్‌టామ్ చేయించడంతో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం అందిస్తామని తెలిపారు.అర్హులైన ఓటర్లందరికీ ఓటు హక్కు కల్పించేలా సంబంధిత ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ పూర్తయిందని,జిల్లాలో ప్రస్తుతం 594 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసేందుకు అధికారులతో తరచూ గూగుల్ మీట్‌లు,ఇతర సమావేశాలు నిర్వహిస్తున్నామని,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతోనూ క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్నామని వివరించారు.అనంతరం పరిశీలకులు మండలాలు,మున్సిపాలిటీల వారీగా అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు.అంతకుముందు కలెక్టర్‌తో కలిసి ఉద్యానవన,సహకార శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాలు, అమలు చేస్తున్న పథకాలపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను పరిశీలించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్,ఆర్డీవో శ్రీనివాసరావు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి,రాజ్ కుమార్,ఎన్నికల విభాగం అధికారి మంజుల,వివిధ మండలాల తహసీల్దార్లు,ఎంపీడీవోలు,ఇతర అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవు : కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, ఆగస్టు 20( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అక్రమ రవాణాపై సమాచారం, వార్తలు వెలువడుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోకపోవడంపై ఆమె అధికారులను ప్రశ్నించారు. నిరంతరం నిఘా పెట్టి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వాహనాలను సీజ్ చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి తహసీల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో కలెక్టర్ ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా, ఇసుకమోరంమట్టి క్వారీల గుర్తింపు, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం, భూ రిజిస్ట్రేషన్లు, రిసర్వే, భూభారతి, మీ-సేవ, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించారు. అడ్డకల్, భూత్పూర్, మూసాపేట, బాలానగర్, జడ్చర్ల, చిన్నచింతకుంట, కౌకుంట్ల, గండీడ్ మండలాల్లో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ఇప్పటివరకు ఎన్ని వాహనాలను సీజ్ చేశారో తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక తరలింపునకు నిర్దేశించిన సమయాలను తప్పనిసరిగా పాటించేలా చూడాలని, రవాణా వాహనాలను జీపీఎస్ ద్వారా పర్యవేక్షించడంతో పాటు వీడియో ఆధారాలను నమోదు చేయాలని ఆదేశించారు.

**భూభారతి, మీ-సేవ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి:**

భూభారతి, మీ-సేవ పోర్టల్లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. వీలైనంత వరకు పెండింగ్ ఫైళ్లను మరుసటి రోజులోగా క్లియర్ చేయాలని స్పష్టం చేశారు.ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు, రిజిస్ట్రేషన్లు సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, కార్యాలయాలకు కేటాయించిన నిధులతో స్కానర్లు, ప్రింటర్లు, కంప్యూటర్లు వంటి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవాలని సూచించారు. సిబ్బంది పనిభారాన్ని సమతుల్యం చేయడంతో పాటు జూనియర్ అసిస్టెంట్లకు అవసరమైన శిక్షణ అందించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రతిరోజూ పురోగతి నివేదికలు సమర్పించాలని అన్నారు.

**డబుల్ బెడ్రూం ఇళ్ల పనులు వేగవంతం:**

జిల్లాలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణ పనులు, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా నిర్మాణ పరిస్థితి, లబ్ధిదారుల వివరాలు, పెండింగ్ దరఖాస్తులు, భౌతిక పురోగతిని సమీక్షించారు.లబ్ధిదారుల దరఖాస్తులకు ఎంపీడీవోల ద్వారా యూనిక్ ఐడీ నంబర్లు జనరేట్ చేసి ఆన్‌లైన్ వ్యవస్థలో నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి



ధ్రువీకరించాలని, గ్రామసభల ద్వారా జాబితాలకు ఆమోదం పొందడంతో పాటు ప్రజాప్రతినిధుల ధ్రువీకరణ, అవసరమైన అధికారిక అనుమతులు పూర్తి చేయాలని ఆదేశించారు.

**22ఏ భూముల సమస్యలకు పరిష్కారం:**

భూ రిజిస్ట్రేషన్లకు సంబంధించిన 22ఏ నిషేధిత జాబితా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేట్ పట్టా భూములు, ప్రభుత్వ భూములకు సంబంధించిన రికార్డుల్లో ఉన్న వ్యత్యాసాలను పరిశీలించి నివేదికలను 24 గంటల్లోగా సమర్పించాలని సూచించారు. ప్రజల భూ లావాదేవీలకు అనవసర జాప్యం కలగకుండా రెవెన్యూ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని అన్నారు.

**రిసర్వే పనుల్లో వేగం పెంచాలి:**

లైసెన్స్‌డ్ సర్వేయర్ల ద్వారా చేపడుతున్న రిసర్వే పనులు ఆశించిన స్థాయిలో వేగంగా సాగడం లేదని గుర్తించిన కలెక్టర్, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రజల భూ లావాదేవీలకు రెవెన్యూ ప్రక్రియలు అడ్డంకిగా మారకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి అశోక్, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటల సాగుతో రైతులకు మేలు

## రాష్ట్ర వ్యవసాయ,సహకార శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్

### - ఆయిల్‌పామ్‌తో మంచి ఆదాయం

**గద్వాల,ఆగస్టు 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో పంట మార్పిడిలో భాగంగా రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ,సహకార శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్ సూచించారు.ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం సమకూరుతుందని తెలిపారు.గురువారం జిల్లాలో పర్యటించిన ఆయన మానోపాడ్ మండలం జల్లాపూర్ గ్రామంలో రైతు కంకణాల రామ్‌రెడ్డి 50 ఎకరాల్లో సాగు చేసిన ఆయిల్‌పామ్ తోటను పరిశీలించారు.తోటలో పంట దిగుబడి,సాగు విధానాలపై రైతుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.రసాయన, సేంద్రియ ఎరువులను సమతుల్యంగా వినియోగించడంతో పాటు తగినంత నీటిని అందించడం వల్ల మంచి దిగుబడి సాధిస్తున్నట్లు రైతు వివరించారు.ఇప్పటివరకు 248 టన్నుల దిగుబడి రావడంతో రూ.58.03 లక్షల ఆదాయం పొందినట్లు తెలిపారు.ఆయిల్‌పామ్ సాగులో బిందుసేద్యం,పామ్ మొక్కలకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సురేంద్ర మోహన్ సూచించారు. అనంతరం అదే ప్రాంతంలో నాగన్న అనే రైతు ఎన్ఎఫ్ఎంఎస్ ద్వారా రాయితీ పొందిన కంది పంటను పరిశీలించి రైతును అభినందించారు.తదుపరి ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని ఆయిల్‌పామ్ నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం,పంపిణీ తదితర అంశాలను పరిశీలించారు.జోగుళాంబ గద్వాల





జిల్లాలో సాగవుతున్న ఉద్యాన, వ్యవసాయ పంటల పరిస్థితిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేసి అధికారులను అభినందించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ మధుమోహన్,జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజ్‌కుమార్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప,జనరల్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి,ఉద్యాన,వ్యవసాయ శాఖ అధికారులు రాజశేఖర్,ఇమ్రాన్,మహేష్, కరుణశ్రీ,ఆయిల్‌ఫెడ్ కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణకు మంత్రి జూపల్లి

**చిన్నంబావి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామ సమీపంలో ఉన్న చిన్నమారూర్ ఫేజ్2 లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస్ పునరుద్ధరణపై పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక దృష్టి సారించారు. ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి కాపర్ వైర్లు చోరీకి గురికావడంతో సుమారు నెల రోజులుగా మోటార్లు పనిచేయక రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం పత్రికల్లో రావడంతో మంత్రి స్పందించారు. అధికారులతో మాట్లాడి నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయించి లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థను పునరుద్ధరించారు.మోటార్లకు స్విచ్ ఆన్ చేసిన మంత్రి.గురువారం చిన్నమారూర్ పంప్‌హౌస్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా పరిశీలించారు. మోటార్ల పనితీరును పరిశీలించిన అనంతరం స్విచ్ ఆన్ చేసి సాగునీటిని విడుదల చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు.అందుబాటులోకి రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా నీటి సరఫరా జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు.రైతులతో 'లిఫ్ట్ పునరుద్ధరణ కమిటీ'లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణలో రైతులు కూడా భాగస్వాములు కావాలని మంత్రి సూచించారు. ఎకరాకు రూ.500 చొప్పున రైతులు సమకూర్చుకుని లిఫ్ట్ నిర్వహణకు వినియోగిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా చూడవచ్చన్నారు. మోటార్ల చిన్నపాటి మరమ్మతులు, నిర్వహణ, అవసరమైన వసతుల పర్యవేక్షణ కోసం రైతులతో కలిసి ప్రత్యేకంగా 'లిఫ్ట్ పునరుద్ధరణ కమిటీ' ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెండు రోజుల్లో రైతులతో సమావేశం నిర్వహించి కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రైతులు, అధికారులు సమన్వయంతో పనిచేసి లిఫ్ట్ ఇరిగేషన్ నిరంతరాయంగా పనిచేసేలా చూడాలని కోరారు.

**చిన్నంబావి అభివృద్ధికి రూ.4 కోట్లు**

చిన్నంబావి మండల అభివృద్ధికి రూ.4 కోట్ల నిధులు విడుదల చేస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు. మండలంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులతో పాటు, వివిధ అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. రైతులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కేజీబీవీ సమస్యలపై ఆరా.చిన్నంబావి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంత్రి సందర్శించి విద్యార్థులు, అధికారులతో మాట్లాడారు. పాఠశాలలో నీటి వసతి, మరుగుదొడ్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు అదనపు మరుగుదొడ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణ పనుల ప్రక్రియను ప్రారంభించేలా ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.సంతలో ప్రజలతో మమేకం .అనంతరం చిన్నంబావి వారాంతపు సంతను మంత్రి సందర్శించారు. రైతులు, కూరగాయల వ్యాపారులు, చిరు వ్యాపారులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంతకు వచ్చే ప్రజలు, వ్యాపారులకు అవసరమైన మౌలిక వసతులపై ఆరా తీశారు. సంతలో ప్రజల సౌకర్యార్థం 10 మొబైల్ టాయిలెట్లను త్వరితగతిన ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. పనుల్లో జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ కృష్ణ ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, బీచుపల్లి యాదవ్, కొప్పునూరు సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, చంద్రశేఖర్ యాదవ్, కళ్యాణ్, తేజారెడ్డి, బాలు, హనుమంతరావు, కే. లక్ష్మయ్య, ఉపసర్పంచ్ నరేష్, సుధాకర్ నాయుడు, బాలు యాదవ్, ఇరిగేషన్ శాఖ అధికారులు, కేజీబీవీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.









# సీజ్ చేసిన ఇసుకను మట్టితో కప్పివేత..

# సంబంధిత వ్యక్తులపై కేసు



**మహబూబ్‌నగర్, ఆగస్టు 20 ( బ్యూరో ):** మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 96లో సీజ్ చేసిన భారీ మొత్తంలో ఇసుకను అక్రమంగా మట్టితో కప్పివేసిన ఘటనపై అధికారులు చర్యలు చేపట్టారు. ఈ వ్యవహారంలో సంబంధిత వ్యక్తులపై గనులు, భూగర్భ వనరుల శాఖ, రెవెన్యూ అధికారులు చట్టపరంగా కేసు నమోదు చేశారు.కొత్తపల్లి గ్రామంలో సీజ్ చేసిన సుమారు 15,829 క్యూబిక్ మీటర్ల ఇసుకను తెలంగాణ ఇసుక మైనింగ్ నిబంధనలు2015 ప్రకారం వేలం ద్వారా విక్రయించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి ఇసుక కమిటీ చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు వేలానికి నోటిఫికేషన్ జారీ చేసి, గురువారం వేలం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.అయితే, ఆగస్టు 18వ తేదీ అర్థరాత్రి సమయంలో భూయజమానుల ప్రతినిధులుగా పేర్కొంటున్న చంద్రశేఖర్, ఎం. బాలకృష్ణారెడ్డి హిటాచీ, డోజర్లను ఉపయోగించి సీజ్ చేసిన ఇసుకను మట్టి గుంతలతో కప్పివేసినట్లు అధికారులు గుర్తించారు. విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే గనులు, భూగర్భ వనరుల శాఖ సహాయ సంచాలకులకు సమాచారం అందించారు.దీంతో గనులు, భూగర్భ వనరుల శాఖ సహాయ సంచాలకులు రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆగస్టు 19న సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్కడ పంచనామా నిర్వహించిన అనంతరం సంబంధిత వ్యక్తులపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

### రూ.79.14 లక్షల ప్రభుత్వ ఆదాయానికి నష్టం

సీజ్ చేసిన ఇసుకను అక్రమంగా మట్టితో కప్పివేయడం వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.79,14,500 మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు పేర్కొన్నారు. వేలం ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని అడ్డుకునేలా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

### అక్రమ ఇసుకపై ఉక్కుపాదం

ప్రభుత్వానికి చెందిన ఇసుకను అక్రమంగా తరలించడం, దాచడం, కప్పివేయడం లేదా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే విధంగా వ్యవహరించడం వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# "దివంగతనేత "రాజీవ్ గాంధీ జయంతి తరలి వచ్చిన నాయకులు

## మండల కేంద్రం లో "స్వర్గీయ" రాజీవ్ గాంధీ కి ఘన నివాళి



**మహమ్మదాబాద్ ఆగష్టు 20(ప్రజా జ్యోతి )**

ఆధునిక భారత నిర్మాణం లో తనదైన ముద్ర వేసిన మాజీ ప్రధాని జయంతి సందర్భంగా మండలం కేంద్రం లోఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా ఘనంగా నివాళులార్పించారు.దేశాన్ని సాంకేతికంగా ముందుకు తీసుళ్లేందుకు ఆయన చేసిన కృషి ప్రత్యేక గుర్తిపు పొందిదని కంప్యూటర్, తెలీకమ్యూనికేషన్ వంటి రంగాలకు ప్రోత్సాహం అందించడం తో పాటు, యువత రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన నాయకుడిగా పలువురు నాయకులు అభివర్ణించారు. ఈ కార్యక్రమం లో పి ఏ సి ఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే ఎం నారాయణ, మాజీ ఎం పి పి శాంతి రంగ్య నాయక్, సర్పంచ్ రాం లాల్, శ్రీనివాసులు, పి ఏ సి ఎస్ డైరెక్టర్లు బాలాముకుందం మాజీ ఎం పి టి సి లు పంతులు చెన్నయ్య, వెంకట్రాములు అనంతయ్య గుప్తా, వేణు గౌడ్ ,మహేందర్, విష్ణు వర్ధన్ రెడ్డి, సాయి తేజ రెడ్డి నర్సిములు, శివ పర్శ నాయక్, మోహన్ నాయక్ తదితరులున్నారు.